నీదగ్గఱ ఈయుదయాన్నే ఆ చిలకను ఎందుకొన్నానో? మన గది ముస్తాబుకోసం!" అని కులుకుకూడా కొసరించింది ఆపిల్ల. వర్తకుడు ఇటూ అటూ తిలకిస్తూ "స్వామీజీ అవివేకి గాడు!" అని ఒక్కసారి స్మరించాడు. వర్తకుని మనస్సునందలి పరివర్తనం చెప్పనలవికాదు. గరాజీ గోడలు బంగారు మలామా పూత గొన్నట్టు కనకాంగి సిగ జాడే అర్ధరాత్రి పున్నమరేని మల్లె మొగ్గలు సిగ్గువిడచి నడచినట్టు దర్శనమైంది. కనకాంగి వాని వైఖరిగంటూ—వర్తకుని తిరుగ మామూలు మనిషిగా తయారు చేయడం ఎలాగా అని యోచించింది.

ఆమె నాటి యుదయం కొనుక్కొన్న వొకమట్టి చిలుకను తిన్నగా వర్తకుడు చూస్తూవుంటే నేలనేసి కొట్టింది. వర్తకుడు తెల్లబోతూ "నమోనాకూడా లేదే యింకనాకు!" అన్నాడు అతి జాలిగా. "నమోనా కూడాను!" అని పరిహసించింది కనకాంగి. "నమోనా కూడాను!" అని కనికరించాడు విబుధానందుడు. వర్తకుడు కేవలం ద్వంద్వంలో పడ్డాడు!

... ... ... ... ...

## ఏటివొంక గుజగుజలు

నిగనిగలాడే నీలాపువొళ్ళు, సగాని సగం జారిపోయిన పయట, సొగసుగా మొక్కజొన్నపొత్తు తింటూ తెలిపళ్ళు, చిరునవ్వు నొక తూరి, గింజకొఱకు నొకతూరి, బయట కాపరుస్తూ హొయలుపోతూ కూర్చుంది! ఆ యెమ్మెలాడి కోయచిన్నది కావచ్చు! కొండ చిన్నది కావచ్చు!

నాగరీకులైన కామాటీలు చుట్టూ మూగివున్నారు. ఆమె ముందు కేటాయింపబడి ప్రదర్శనమవుతూవున్న మూలికలు,

డుంపలు, పత్తిర్లు కనుగొంటూ నడుమ నడుమ ఆమె యూసు వింటూ అంతలోనే ఆమె హౌసును గురించి "బేసూ!" అని అనుకొంటూ!—

"గొప్పోళ్ళ ప్రేమలు ముప్పు తిప్పలూ పెడతాయిగాని, కొద్దోళ్ళవి చప్పుచప్పునే తేలిపోతాయి" అని వెంకన్న అనేవా డన్నాడు. తెప్పానాం తేలానాంగా ప్రవహిస్తూ గోదావరి ఆకాడ క్కాపాడుతూ వుండి. వీళ్ళందరూ కూర్చున్నది గట్టుమీద. గట్టుకంటా దాసివుంది కొత్తవరద. ఎఱ్ఱటి వోపిల్ల నల్లటిసిగకు పచ్చటి తంగేటి పువ్వులు రొట్టసమేతంగా గ్రుచ్చుకుని, అలా ఈదరగాల్లో ఎదరముంగురులే కాకుండా చెంపల సిరిసిరి చికురంకూడా తుంపెసలాడేలా ఏటివొంక చూస్తూ దొంకెనేసి పుడుక లాగుతూవుంది. ఆమె కిటూ అటూ ఇంకా వున్నారుగాని చెప్పన్నదేశాల కన్నెల్లాగ కాంతలు క్రలుచ్చుకుని ఆ వొక్క పువ్వు పెట్టుకున్న దానికిమల్లే పొలుపు, బులుపు, పొడుగు, పొటమరింపు వున్నవాళ్ళు కారైరి. పనిలోకూడా ఆమెది నిరుప మానమైన నెప్పరితనం. దొంకెన నీటిలో వేసిందా వంక పెట్టిం దన్నమాటే. తెప్పవేసుకు పట్టే ఆరిందా మగాళ్లకూ్కడాను!

"వీడీమాట ఎందు కన్నాడా?" అని తక్కినవాళ్ళ కందరికీ పెద్ద వింతయిపోతూ వుంది. "మన పేమలు మాత్రం అంత తేలికవి ఏంట్రా వెంకన్నా!" అన్నాడు సంగయ్య.

"మనం కొద్దివోళ్లమని వక్కాణించానా?" అన్నాడు వెంకన్న. "ఆయూసు అర్థం నీకు బాగా బద్దలవలేదు సంగన్న! ప్రేమలో ముప్పతిప్పలూ పడితేగాని గొప్పోళ్ళు కారని దాని సమాచారం!" అన్నాడు కొండన్న అనే కామాటి.

వినా్నడేగాని వెంకన్నకు అవళింపు కాలేదు. కొండన్న కావించిన వ్యాఖ్యానంలోని సెమత్కారం.

"ఎంత సొప్పు; మనం కొద్దోళ్ళం. వెంకన్న పూరికే గొప్పలకుపోయి మూడు చెరువుల నీళ్ళు తాగినా ఆడికీ జన్మలో రాజుగారి కూతురు భార్యా కాబోతుందా?" అన్నాడు మరో అన్న.

"రాజుగారి కూతురే కావలిస్తే ఆ కొండదాన్ని అడగండి మందిస్తుంది. ఒక వేరు పట్టికెళ్ళి అలా ముక్కుకా డెడితిరా ఎటువంటి మోహనాంగి...ఉఁ" అన్నాడు సంగయ్య చంక లెగరేసుకుంటూ.

వెంకన్న వెఱ్ఱిగా అడవి పడుచును చూచేడు. "నాను మందిస్తే అందుకే ఇచ్చానన్న నమ్మకమేంటి నీకు దొరా!" అంది కొండచిన్నది. వెంకన్న చూపులో తనచూపు మెలేస్తూ. వెంకన్న "ఎందుకైనా మంచిదే నీచేతి మందు. ముందిలా ఇవ్వు! ఎందుకన్నాడో మావాడు? సంగమయ్య సాధారణపోడు కాడు" అంటూ చెయ్యి సాచాడు.

"మరి బొడ్డుకాడిది విప్పుదొరా!" అంది కొండది. వెంకన్న వెంటనే బొడ్డుకొంగు వదులుసెయ్యడమేంటి, అందు నుండి గలగలా నాలుగు రూపాయి నాణాలు రాలడ మేంటి, రాలేలో "ఈమందు వరహా! వరహా తెచ్చేవే సరిగ్గా వాక్కొన్నట్టు" అని కొండచిన్నది నాలుగు రూపాయలు ఏరుకోవడమేంటి! అంత తొందరగా తెమిలిన బేరసారం మఱీ భూలోకంలో కానబోము.

ఒక మందు అక్కడ ప్రదర్శింపులోనిది కానిది వేరే సంచి లోంచితీసి రొఖ్ఖం అమ్మకంగా వెంకన్నచేతి కందించింది అమ్మచ్చెకంటి. అందిస్తు "నీవు మూచూడకు. నీ ఆడమనిషి ముక్కుకాడపెట్టు" అని సెలవిచ్చింది.

"ఎలా? అది మేలుకున్నప్పుడు పెడితే పూరుకుంటుందా?" "నిదురోతూన్నప్పుడు పెట్టు! ఏదో విధంగా దానిచేత దాన్ని వాసన చూచేలా చెయ్యాలి దొరా! నివ్వు. ఒకరిమీదకంటె ఎక్కువ మందిమీద పనిసెయ్యదు. ఒకసారికంటె ఎక్కువసార్లు నెరవేరదు

DEC 1965

దొరా! సెలవు" అని పరచిన మందున్నీ పొద్దుపుగా వేర్వేరు చిన్నచిన్న సంచుల్లో కెత్తుకుంటూ అన్నీ ఓ పెద్దసంచిలోకి కుక్కేసుకుని "దొరా! సెలవు!" అంది.

పదిమందీ ఒక్కసారే వోసన చూస్తేనో?" అన్నాడు వెంకన్న ఆలోచిస్తు. అప్పటి కప్పుడే తక్కిన కామాటీవాళ్ళు అందరూ "వెంకన్న మరి మనలో మనిషి కాడు" అని అనుకొంటూ నిష్క్రమించేరు. కొండ చిన్నది "గొప్ప ప్రశ్నే వేశావు దొరా! మా కొండ దేవుణ్ణి కనుక్కు సెపుతా" అంది.

"ఎప్పుడు?"

"ఈతూరి వచ్చినప్పుడు"

"ఎన్నాళ్ళ కొస్తావు?"

"అదినాకు తెలిస్తే లేని దేమిటి? నీ అదృష్టందొరా!" అంది. అంటూ తిరోహిత అయినంత దేవతా స్వర్గం ద్వారంగా పరారీ అయినంత రహస్యమార్గంగా మాయమైంది. మళ్ళీ కనబడలేదు వెంకన్న కా వెజ్జులాడి.

డొంకెనకర్ర నీళ్ళల్లో ఆడిస్తూ ఎందుకో అన్నట్టు వెనక్కు తిరిగి చూసింది. మున్ను వర్ణనగన్న ఎఱ్ఱటి పిల్ల, నల్లని సిగ కుఱ్ఱది, పచ్చని పువ్వుపెట్టిన బొట్టె, అదీ ఈ వరగాల్లో ముంగురులే కాకుండా సిరిసిరి చికురం గల చెంపల్ని కూడా తుంపెస లాడించిన ఆ శోభనాంగి!

వెంకన్న ఇంకా కోయచిన్నది చన్న మిన్నువంపే చూస్తున్నాడు. "ఏంటి వెంకన్నా! నీ చూపంతా కొండదాని మీదనే సారించే వీపొద్దు!" అంది సంగతంతా ఎరిగున్నట్టు. ఇంతకూ క్రేగ ఇగవదేమో కని పెడితే కనిపెట్టి వుండవచ్చు!

వెంకన్న "చూపంతా దానివెంపూ, తాపం అంతా నీవెంపూ? ఏం సొప్పమంటావు? లకుముకమ్మా!" అన్నాడు.

ఈ పిల్లపేరు లకుముకి లాగుంది. కొత్తపేరే మనకు లకుముకి మరి తడుముకోకుండా అనవలసిందేదో అనేసింది.

"మరి నీవు రాజుగారి కూతుర్ని వల్లో వేసుకునేవాడ వయ్యావటగా! మీ జట్లోళ్లంతా సుబ్బుకుంటూ పోనా రీదా కాను!"

వెంకన్న "అప్పుడే నీదాకా పాకిందీ ఈ వర్తమానం! ఇదే వర్తక మనుకున్నారు కామోసు ఆళ్ళంతా. ప్రేమ! ప్రేమ!" అన్నాడు వెంకన్న.

"అయితే ప్రేమరుచి నీకేగాని వాళ్ళకు తెలియదంటావు" అంది లకుముకి.

"ఆ సంగతి నీవు తేల్చాలి. ఇంకా డొంకెనేటేనా? ఇంటికి పోవడం వుందా?" అని అడిగాడు వెంకన్న.

"నీతో వస్తే మందో మాకో పెట్టి సంపేటట్టున్నావు ఈపొద్దు నన్ను. నీవు సాగుతూవుండు. నేనోగడి యోయాక గాని రాను" అంది లకుముకి.

వెంకన్న చిరునవ్వు నవ్వుతూ మళ్లుచూపునున్న లకుముకి సిగెంపు కంటూ "లకుముకమ్మా! నీవు ఈ పొద్దల్లా ఆ పువ్వు లాలా వుంచుకునే తిరుగుతావా? మరోరకం పువ్వులిస్తే ఇవి పారేసి అవెట్టుకుంటావా?" అని జవాబు కోరాడు.

"ఏం? ఉన్నాయా కొత్తరకం పువ్వులు నీకాడ?"

"ఎప్పుడూ విషమ ప్రశ్నలు వేసేవే నువ్వు! తిన్నంగా తేటతెన్నంగా జవాబు చెప్పిన పాపాన్ని ఓనాడు పోనావు కాదేమో? నీ ఆనూ పానూ అంతరంగం నాకు వేమూర్తానన్నా బోధ పర్చుకున్నావు! సూడు ఈపొద్దు నా తమాసా!" అంటూ కొంత ప్రేక్షకులకు, కొంత తనకూ, కొంత నేపథ్యానకూ అన్నట్టు ముగ్గొంతునా—సణుక్కుంటూ సాగిపోయాడు వెంకన్న!

లకుముకి సర్వాంగసుందరంగా దేదీప్యమానంగా రాజిల్లి రాగిల్లి ఇబ్బడి నుబికిన ఉరోజాలతో రొచ్చుకు చెదిరిన శిరోజాలతో మబ్బువిడిచిన ఎండలా...అబ్బ! మరి చెప్ప శక్యంగాదు!

ఎంత ఇచ్ఛ లోపలుందో అంత స్వేచ్ఛ వెలిబుచ్చుతూ ఏటినీట పునః డొంకెనేసి కఱ్ఱలాగుతూ, తన నీటినీడల్ని తా నెఱుక్కుండా వుంది! ఆమెకు తెలియక పోయినా మనకు తెలియకుండా పోతాయా ఆ నీడలు? సిమన్నారి మాయదారి వేసా లెన్నెన్నున్నాయో అన్ని జాడల నీడలూ వున్నాయి. అవి లెక్క పెట్ట డానికి వల్లగానివి. అక్కడి కక్కడే ప్రవాహ వేగంలోపడి పల్లటిల్లి తరలిపొయ్యేవి! ఆమె అంతరంగపు నీటు, అవిష్కరించే నీటు, అ ప్రతిబింబించే నీయి అన్నిటినీ అనుసంధించి కంటే మూడులోకాల తేటూ ముప్పిరిపోసి ముయ్యేట లాగికొన్నట్టే!

*　　*　　*　　*　　*

" రాజు కూతు రాడికైతె - రాజు గారె నీకు మగడు ;
గాజులబ్బిది గుజ్జమైతె - బూజుగొట్టె గొంగడేల ?
రోజులన్ని మంచివైతె - యోజనంబు చేయనేల ?
మోజుమలుగు మందువైతె - సాజమైన ఎఱుక యేల ? "

అని పాడుతూ లకుముకివంక చూచేడు ఆవేళకు అక్కడకు చేరుకున్నవాడై సంగమయ్య.

లకుముకి " అవున్లే! అల్లాగే అనుకో!" అంది పాటలోని సంగీతం సరసం విడిచిపెట్టి కేవలం సాహిత్యం పట్లకే బుద్ధినిలిపి.

" ఆడికంకిన వేరులాంటిది నాకాడా వుంది!" అన్నాడు సంగమయ్య.

లకుముకి అడిస్తూవున్న డొంకెనకఱ్ఱ ఆపి " ఇంతమందికి ఇన్ని వేళ్లూ వేతే వేతే ఇచ్చుకొస్తూ అ కోయ కోనంగి ఎవర్ని సంపుమందేంటి ఈమాపు" అని అడిగింది.

" ఆఁ! ఎప్పుడూ ఇల్లాంటి బమ్మసోదే అడిగావు నీవు లకుముకమ్మా! ఒకటి అడుగుతా సొప్పు?" అని-వాణ్ణి వినిపించు కోకుండా ఎన్నుచూపిన అయన్నులమిన్న ఆయువుపట్టన్న మాదిరి సిగపువ్వుల్ని తలపోస్తూ—సంగమయ్య ఇంకా ఇలా

అన్నాడు. “ ఈ పొద్దల్లా ఆ పువ్వులెట్టుకునే నీళ్ళల్లో నానుతూ నిలబడి వుండడమేనా ? నేనిచ్చేలాటి పువ్వులెట్టుకు పాడిజాగాకు రావడం వుందా ? ” అని అడిగాడు. అడుగుతూ ఆమె మౌనం సగం అంగీకారంగా భావించి సంగమయ్య చక్కా వెళ్ళాడు.

లకుముకి వాణ్ణి అల్లా పోనిచ్చి తానిల్లా తలపోయసాగింది. “ అందరూ ఈ పువ్వు లిలా వుంచుకుంటావా ? కొత్తపువ్వు లిస్తే పెట్టుకుంటావా? అని అడిగాడు ఈపొద్దు! అయినా ఆళ్లిచ్చినప్పుడు మాటగందా ఆలోచించవలసింది ? ” అని ఎటూ చూడకుండా తన మానాన్ని తానుండిపోయింది. సీలమండలు రెండూ నీటముంచి; కడియాలు కాపడని ఏకండ్లా నున్నందనం ఆమె పిక్కలు చాటుతూవున్నాయి వరిపొట్టల్లా పిక్కటిల్లి !

*  *  *  *  *

మఱి సమయం రాత్రి పడింది. అర్ధదాకాకూడా సాగింది. సాగడంలో చివరకంటా అందన్నునే కొనలు సాగింది! ప్రవాహం మీదనే కాకుండా పడగ్గదుల్లో కూడా జనం మాటు మణిగింది. వొక్క లకుముకిని తప్పిస్తే ఆరాత్రి ఆవేళప్పుడు కలగంటూ వున్న ప్రాణికూడా వొక్కటీ లేదు. సమస్తం గాఢ తమ సుషుప్తిని మునిగివుందని అనుకోవచ్చు.

లకుముకి కనే కల చెప్పమంటారా? “ ఏళ్లిస్తామన్న పువ్వులు ఇప్పుడీ చీకట్లో ఇస్తే బాగుండిపోను ? ఇప్పుడీ చీకట్లో ఇస్తే బాగుండిపోను! ఇప్పుడే చీకట్లో ఇస్తే బాగుండిపోను! ” అనే లోవోళువు యులివుతో కూడిన కల అది! ఆమెదృష్టిపథంలో వెంకన్న ఆకారం లేదు. సంగమయ్య సాక్షాత్కారం లేదు. విరుల రూపంలేదు. వేరు అపురూపం లేదు. కలంతా యొక్క యులివు మాత్రానిది ? ఉలివంతా ఒక్క లిప్త మాత్రానిది !

ఇలా ఇక్కడ లకుముకి తన కలవడిన కలకంటూ వుంటే

కూతురుమీద పరీక్షచేదామనే వూహపుట్టి అంతఃపురానికి కన్నం త్రవ్వి ఆవిడగారి శయనాగారంలోకి జొరబారి-వేరల్లా ఆమె చంపక నాసిక దగ్గర పెట్టాడు. వెంటనే వేరు మిణ్ణాగై నిదర పోతూవున్న ఆమె వో సోణాన్ని కాటేసింది. మదిరతాగి వెళ్ళిన వెంకన్న •వో మణికట్టు నాడినీ కాటేసింది. కెవ్వు మనకుండా కేకెయ్యకుండా ఇద్దరూ ఏకశయ్యమీద మరణించి వూరు కున్నారు. చూశారా! మహత్తూ లేదనడానికి వీల్లేదు. కొండచిన్న దమ్మిన వేరునందు! అది కేవలం జిత్తులమారికాదు.

మన సంగమయ్య తన వేరు ఒక పూలగుత్తిలో పాదివించి తిన్నగా ఎన్నరాని ఇరకాటపు మరకాటపు టిరుల్లో లకుముకి కుటీరం డాసినవాడై-వీడూ కన్నమే తవ్వాడా? లేదు! దద్దళం, కత్తితో కిటికీలాకోసి లోనికిదిగి—“తెచ్చాను కొత్తపువ్వులు, నేనిస్తానన్న వివిగో!” అన్నాడు ఎవరితోనో అన్నట్టు.

సంగమయ్యయొక్క దిక్కుమాలిన అంచనా ఏమిటంటే, లకుముకి తన మాటలో పక్కమీదనుంచి లేచి కూర్చుంటుందని తన చేతిలోని పువ్వు లందుకుంటుందని, అందుకుని వాసన చూస్తుందని, వాసన చూడగానే తన పాచిక పారగలదని ఇదీ వీని అంతులేని మంతనం.

ఆమె లేవలేదు. లేపడానికి ధైర్యం చాలిందికాదు సంగ మయ్యకు. అంచేత ఆ పువ్వులగుత్తి అలా చేతబట్టి తన నిట్టూ ర్పులు ఆమె వంకకు పూలగుత్తిమీదుగా వూపాడు! ఆమెకు వేరూ-పువ్వూ వేర్పాటుగాని విశ్వమోహన పరిమళంవేసి అట్టెలేచి కూర్చుంది తేరీపారచూస్తూ.

కుటీరంలో దీపం లేకపోయినా ఏదో మణికాంతి కంటూ పాం బుసలాంటి ఏదో అశాంతి వింటూ – “సంగమయ్యవా? వెంకన్నవా? నీవు?” అంది. సంగమయ్య సాహసించి “నే నెవ్వణ్ణో తెలుసుకునేముందు దీన్నిచూడు” అని తన దగ్గరి కత్తితో పామును తుత్తుమురు చేశాడు.

లకుముకి సంభ్రమాశ్చర్య ప్రమోదచకితయై తడబాటుగా అడిగింది.

“ ఎందు కింత సాహసం ? నాకోసమే? నాకోసమే? ” అంటూ లకుముకి సంగమయ్య కౌగిట్లోకి వొరిగి కన్నీరు గారుస్తూ “ నీకోసమే ! నీకోసమే ! ” అని అనేదాకా తన కౌగిట నదిమి విడిచిపెట్టిందికాదు.

మర్నాటినుంచి ఏటివొంక గుజగుజలు “ ఇద్దరికీ వొకే మందిచ్చింది కొండచిన్నడి. అది వెంకన్న విషయంలో విష మించింది, సంగమయ్య విషయంలో పట్టిచ్చింది ! ” ట !

... ... ... ... ...

## “ చింతకు చిగురు - పిల్లకు పొగరు ”

“ చింతపిక్కలాడినాను; చింతచిగురు కోసినాను ?
అంతులేని యీ జగత్తంత తెలుసుకున్నాను ”

అయితే నేనాడిన పిక్కలే మొక్కలై యిక్క డిలా చిగిర్చాయా ? చెప్పగల్దురేమో ఆ బామర్ల చిన్నోడు—“ ఏమండో మిమ్మల్నే ! ఇలా చూడరేం ? నేనాడిన పిక్క లేలా మొక్కలై చిగిరించాయో ! ” అని తానుకోసిన చింతచిగురు తట్టవంచి చూపెట్టింది హరిజన తరుణి యొక్కర్తు, హైరోడ్డు వోరో రెండెం పులా వరుసగా పెరిగిన పెద్దపెద్ద చింతచెట్ల క్రింద నిలుచుండి. ఆ చింతచెట్లు ఆమెకు “ గార్డు అఫ్ అనర్ ” కూర్చినట్టు అర్చి తేలి కొమ్మల చంకలకంటా చిగురు మయమై అమందానందాన్ని చేకూరుస్తూ వున్నాయి.

లేకలేక ఆక్రితం రాత్రి కురిసిన వేసంగివానకు తెల్లాటి ఆచెట్లు ఆ చిగురుతో ఎలాకనబడుతున్నాయి ? ఇంకా నింగిని డాడుతూవున్న నల్లమబ్బుక్రింద ఎలా కనబడాలో అలా కనబడు